ఎమ్మెల్సీ కవితకు శుభాకాంక్షల వెల్లువ

ఎమ్మెల్సీ కవితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కుర్వ విజయ్‌కుమార్

గద్వాల, జనవరి 2 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను గురువారం హైదరాబాద్‌లో ఆమె నివాసంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కుర్వ విజయ్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కవితను కలిసిన వారిలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్‌రావు, నరేశ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గుంపు గట్టయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

వాకిటి శ్రీధర్‌కు కేక్ తినిపిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

- మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, జనవరి 2 : గుంపు గట్టయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడు ఉండాలని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆకాంక్షించారు. గురువారం బీఆర్ఎస్ కార్మిక విభాగం (ఆటో యూనియన్ కొత్త బస్టాండ్) ఆధ్వర్యంలో గుంపు గట్టు గ్యార్వీ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై ఆటో కార్మికులకు శుభాకాంక్షలు తెలిపి వారితో కలిసి భోజనం చేశారు. అదేవిధంగా మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆటో యూనియన్ నాయకులు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే హైదరా బాద్ శంషాబాద్ మల్లిక కన్వెన్షన్‌లో గురువారం జరిగిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సయ్యద్ ఇబ్రహీం కుమార్తె వివాహానికి సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ మంత్రి మహముద్ అలీతో కలిసి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాములు, వెంకటేశ్, మాజీ అధ్యక్షుడు యాదయ్య, రాజు, బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, రమేశ్‌గౌడ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరుమల్, గంధం పరం జ్యోతి, చిట్యాల రాము, వంశీ, తోట శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా వాకిటి శ్రీధర్ జన్మదిన వేడుకలు

వనపర్తి జిల్లా బీఆర్ఎస్ అధికార ప్రతినిధి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ జన్మదిన వేడుకలను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం మాజీ మంత్రి స్వగృహంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్, నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరుమల్, ప్రేమ్ నాథ్‌రెడ్డి, రవి, ముద్దు సార్, రాజేందర్, చిట్యాల రాము, తోట శ్రీను తదితరులు ఉన్నారు.

వంద శాతం ఫలితాలు సాధించాలి

- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఐఈవో అంజయ్య

ఆత్మకూరు, జనవరి 2 : ఇంటర్ పరీక్షల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని డీఐఈవో అంజయ్య అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన తనిఖీ చేశారు. కళాశాలలోని తరగతి గదుల తోపాటు పరిసరాలు, మూత్రశాలలు, మరుగు దొడ్లు, తాగునీటి వసతిని పరిశీలించారు. అదేవిధంగా రికార్డులను పరిశీలించి అధ్యాపకులకు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై వార్షిక పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలనే అంశాలపై వివరించారు. ఈ రెండు నెలలు విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆయన నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యవర్ధన్ రెడ్డి ఏర్పాటుచేసిన కేక్‌ను కట్‌చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో అధ్యాపకులు విశ్వేశ్వర్, రాఘవేంద్రరావు, వీణ, లలిత మ్మ, కురు మూర్తి, చైతన్య, రాణి, సునీల్, పావని, రాఘవేందర్, బాలకృష్ణ, బుచ్చయ్య, రామన్‌గౌడ్, సతీశ్‌కుమార్, విమల, అనిత పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయి

పెబ్బేరులో మాట్లాడుతున్న ఎంవీఐ వాసుదేవరావు

- ఇన్‌చార్జి డీటీవో కృష్ణారెడ్డి

గద్వాల అర్బన్, జనవరి 2 : వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని ఇన్‌చార్జి డీటీవో కృష్ణారెడ్డి పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలు పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంతో పాటు మానవపాడు చెక్‌పోస్టు వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి డీటీవో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వాహనదారులకు అవగాహన కల్పించేందుకు ఈనెల 1 నుంచి 31వ తేది వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తామన్నారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. అలాగే మద్యం తాగి వాహనం నడిపితే జరిగే ప్రమాదాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంవీఐలు రాములు నాయక్, కార్యాలయ అధికారులు రుక్కుందర్, మోయిజ్ అహ్మద్, సిబ్బంది గోవర్ధన్, రుషి, గోవింద్, శ్రీను తదితరులు ఉన్నారు.

అతివేగమే ప్రమాదాలకు మూలం

పెబ్బేరు, జనవరి 2 : వాహనాలను అతి వేగంతో నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పెబ్బేరు మోటర్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ వాసు డేరావు అన్నారు. 2025 జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఆయన తన కార్యాలయంలో మోడల్ స్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనదారులు అతి వేగానికి స్వస్తి చెప్పాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. కార్యక్రమంలో మాడల్ స్కూల్ పీఈటీ కమలాకర్, కార్యాలయ సిబ్బంది వెంకటేశ్, నరేశ్, ఉమారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థులు తయారు చేసి తీసుకొచ్చిన వస్తువుల ప్రదర్శన ఆకట్టుకుంది.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

- కలెక్టర్ సంతోష్

గద్వాల, జనవరి 2 : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించగా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి కొత్త ఉత్సాహంతో అన్ని శాఖల అధికారులు పనిచేయాలన్నారు. గతేడాది పాలనలో తనకు విలువైన అనుభవాలు అందించిందన్నారు. ఈ ఏడాది కొత్త ప్రణాళికతో కట్టుదిట్టమైన లక్ష్యాలతో పనిచేస్తామన్నారు. 2024లో వెనుకబడిన అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది సమగ్ర ప్రణాళికతో అధికారులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా ప్రతి అధికారి తన పాత్ర జవాబుదారీ తనంతో విధులు నిర్వర్తించాలని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న సేవలు దైవకార్యమని అధికారులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నూతన సంవత్సరం లో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకుసాగాలని మరింత పట్టుదలతో అధికారులు పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి కేక్ కట్ చేసిన అనంతరం అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కలెక్టర్‌కు కేక్ తినిపించారు. కార్యక్రమంలో ఆర్డీవో నర్సింగరావు, ఏవో వీర భద్రప్ప జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ సంతోష్

కారు బోల్తా

- ప్రయాణికులు సురక్షితం

గోపాల్‌పేట, జనవరి 2 : ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించబోయి కారు బోల్తా పడిన ఘటన గురువారం మండలంలోని తాడిపర్తి వద్ద చోటుచేసుకున్నది. స్థానికుల కథనం మేరకు శ్రీరంగాపురం గ్రామానికి చెందిన మొగులయ్య బైక్‌పై గోపాల్‌పేట నుంచి వనపర్తి వెళ్తూ తాడిపర్తి గ్రామం వద్ద ముందుగా వెళ్తున్న బొలేరో వాహనాన్ని బైక్ ఓవర్ టేక్ చేసే క్రమంలో, వనపర్తి నుంచి రేవల్లి వెళ్లేందుకు ఎదురుగా వస్తున్న కారు ముందుకు బైక్ వెళ్లింది. ఈక్రమంలో బైక్‌ను తప్పించబోయి కారు రోడ్డు దిగి బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న విద్యుత్ అధికారులు సురక్షితంగా బయటపడగా, మొగులయ్యకు స్వల్పగా యాలు అయినట్లు స్థానికులు తెలిపారు. దీనిపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఇద్దరికి రిమాండ్

పెబ్బేరు, జనవరి 2 : పెబ్బేరులో డిసెంబరు 31 రాత్రి మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి వనపర్తి కోర్టు జరిమానా, రిమాండ్ విధించినట్లు ఎస్సై హరిప్రసాదరెడ్డి గురువారం తెలిపారు. తని ఖీల్లో భాగంగా పట్టుబడిన ఏడుగురిని కోర్టులో హాజరుపరచగా ఐదుగురికి రూ.వెయ్యి చొప్పున జరిమానా, ఇద్దరికి రెండు రోజులు రిమాండ్ విధించినట్లు ఆయన చెప్పారు.

ఇసుక టిప్పర్లు పట్టివేత

ఎర్రవల్లి చౌరస్తా, జనవరి 2 : ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లు పట్టుబడిన ఘటన ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై వెంకటేశ్ కథనం మేరకు గురువారం తెల్లవారుజామున 1:30గంటల ప్రాంతంలో ఇటిక్యాల పోలీసులు ఎర్రవల్లి చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో రెండు టిప్పర్లు కర్నూల్ నుంచి గద్వాలకు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తుండగా ఇటిక్యాల పోలీసులు పట్టుకొని టిప్పర్ డ్రైవర్లు బెక్కం సురేశ్, షేక్‌గోకారి బాషాపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అమరుల ఆశయాలను కొనసాగిద్దాం

వనపర్తి టౌన్, జనవరి 2 : ప్రజల కోసం పోరాడి అమరులైన వారి ఆశయాలను కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి సీపీఐ కార్యాలయంలో మాజీ సీపీఐ కార్యదర్శి వర్ధన్, జిల్లా కార్యదర్శి చంద్రయ్య వర్ధంతులను నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి రమేశ్, జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, ఉపాధ్యక్షులు శ్రీరాం, గోపాలకృష్ణ, రవీందర్, లక్ష్మీనారాయణ, శిరీష ఉన్నారు.

మహిళలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలి

మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ నాయకులు

అమరచింత, జనవరి 2 : కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ మండల కార్యదర్శి రాజన్న, పట్టణ కార్యదర్శి ప్రేమరత్నం డిమాండ్ చేశారు. గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆరు గార్యెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహిళలతో పెద్దఎత్తున మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హామీలన్ని అమలు చేశామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం అందుకోసం విధిగా రేషన్‌కార్డు, వేర్వేరుగా ఉన్న కుటుంబాలకు మాత్రమే పథకాల అమలు వర్తింస్తుందని కొర్రీలను పెట్టడంతో చాలా మందికి ప్రభుత్వం పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే మహిళలకు ఇచ్చిన హామీల అమలు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని మున్సిపల్ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో మాస్‌లైన్ పార్టీ నాయకులు కుర్మన్న, ప్రసాద్, రాజు, భక్తి పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులు భాగస్వాములు కావాలి

మద్దకల్, జనవరి 2 : జిల్లాలో అక్షరాస్యత పెంపుదలలో భాగంగా చేపట్టిన (ఎన్ఎల్‌పీ) ప్రోగాంలో విద్యార్థులు భాగస్వామ్యమై ప్రతి ఒక్క విద్యార్థి వారి గ్రామాల్లో కనీసం ఇద్దరు చొప్పున నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసే విధంగా ప్రయత్నించాలని డీఐఈవో హృదయరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఐఈవో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ప్రత్యేక తయారు చేసిన ప్రొఫార్మాలను విద్యార్థులకు అందజేసి వారు గ్రామాల్లో విద్యను బోధించే విధంగా అధ్యాపకులు పర్యవేక్షించాలని సూచించారు. రాబోయే పరీక్షలకు విద్యార్థులు 90రోజుల ప్రణాళికను ఖచ్చితంగా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నర్సింహులు అధ్యాపకులు రామాంజనేయులు గౌడ్, భాగ్యలక్ష్మి, గోవర్ధన్ శెట్టి, దేవ సౌరెడ్డి, శ్రీనాథ్, కమల హాసన్ రవి, ప్రకాశ్ శెట్టి, సిబ్బంది పాల్గొన్నారు.

మద్దకల్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఐఈవో హృదయరాజ్



పెద్దమ్మ అమ్మవార్ల వద్ద శాట్ మాజీ చైర్మన్ ఆంజనేయగౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు

భవిష్యత్ బీఆర్ఎస్‌దే

- నాయకులు, కార్యకర్తలు అధైర్యపడొద్దు
- భస్మాసుర హస్తంలా కాంగ్రెస్
- ఏడాదిలోపే ప్రభుత్వంపై ప్రజలకు విరక్తి
- శాట్ మాజీ చైర్మన్ ఆంజనేయగౌడ్

గట్టు, జనవరి 2 : భవిష్యత్‌మరో సారి బీఆర్ఎస్ పార్టీదేనని శాట్ మాజీ చైర్మన్ ఆంజనేయగౌడ్ స్పష్టం చేశారు. మండలంలోని తప్పెట్లమొర్సులో పెద్దమ్మ గ్రామదేవత ఉత్సవాలకు ఆయన బీఆర్ఎస్ జిల్లా నాయకులతో కలిసి గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లో అధైర్యపడవద్దని హితవు పలికారు. శ్రేణులకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. అధికారం చేపట్టిన సంవత్సరంలోపే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకంగా మారిందని విమర్శించారు. ప్రజల పాలిట భస్మాసుర హస్తంలా మారిన కాంగ్రెస్‌పై వ్యతిరేకత వచ్చిందన్నారు. ఆ పార్టీలోని నాయకులు, కార్యకర్తలకే పార్టీపై మథనపడే పరిస్థితి వచ్చిందని, దీనిని బట్టి కాంగ్రెస్ పాలన ఏవిధంగా ఉందో అర్థంచేసుకోవాలన్నారు. అమలుకానీ హామీలిచ్చి, అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చే రోజులు ముందున్నాయని ఆయన స్పష్టంచేశారు. కార్యక్రమంలో జోగులాంబ ఆలయ మాజీ చైర్మన్ రవి ప్రకాశ్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు, వడ్డేపల్లి లక్ష్మారెడ్డి, సంకా పుష్పం రాముడు, కిశోర్, జైనడిగడ్డ యువత చీఫ్ కోఆర్డినేటర్ బొమ్మల రామకృష్ణ, మోహన్ గౌడ్, రామునాయుడు, వీరేశ్, సత్యం, రామకృష్ణ, మధు, తిమ్మప్ప, శివన్న, చిన్న, రాముడు పాల్గొన్నారు.

ఎన్ని రోజులైనా సమ్మె విరమించేది లేదు

గద్వాల టౌన్, జనవరి 2 : డిమాండ్లు నెరవేరే వరకు ఎన్ని రోజులైనా సరే సమ్మెను విరమించేది లేదని ఎస్ఎస్ఏ జేఏసీ నాయకులు చెప్పారు. డిమాండ్ల పరిష్కారం కోసం ఎస్ఎస్ఏ ఉద్యోగులు జిల్లా కేంద్రంలోని స్మృతి వనం ఎదుట చేపట్టిన సమ్మె గురువారం కూడా కొనసాగింది. సమ్మెలో భాగంగా వంటావార్పు చేసి, రోడ్డ మీద కూర్చుని భోజనాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సిందేనన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఉసేనప్ప, గోపాల్, ప్రణీత, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్డుపై కూర్చొని భోజనం చేస్తున్న ఉద్యోగులు

పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తులు

వనపర్తి టౌన్, జనవరి 2 : జిల్లా కేంద్రంలో రహదారుల విస్తరణ పనులను వేగవంతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో రహదారుల విస్తరణ పెండింగ్ పనులపై రెవెన్యూ, మున్సిపల్, ఆర్ అండ్ బీ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాన్‌గల్ రోడ్డు, హైదరాబాద్ రోడ్డు సహా మిగతా పెండింగ్ రహదారుల విస్తరణ పనుల సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ పూర్ణచంద్, తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, ఆర్అండ్‌బీ డీఈ సీతారామస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వనపర్తి ముఖచిత్రం క్యాలెండర్ ఆవిష్కరణ

వనపర్తి టౌన్, జనవరి 2 : అఖిలపక్ష ఐక్య వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన వనపర్తి ముఖచిత్ర క్యాలెండర్‌ను గురువారం కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్ వేర్వేరుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర రావు, సఖీ కేంద్రం నిర్వాహకురాలు చెన్నమ్మ థామస్, అఖిలపక్ష ఐక్య వేదిక అధ్యక్షుడు సతీశ్‌కుమార్‌యాదవ్, బీసీ సంఘం నాయకులు యాదయ్య, శివకుమార్, రవి ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన జడ్జి

జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత, సీనియర్ సివిల్ జడ్జి కవిత, రవికుమార్, శ్రీలత, జానకి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోర్టు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రెహమాన్, గౌరవ ప్రధాన కార్యదర్శి కోటేశ్వర్‌రెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఫరీద్, నాయకులు ఆశ్వత్థాముత్, అంజాద్‌ఖాన్, మోహన్, శ్రీనివాసులు, జ్యోతి, తస్లీమా, భీమేశ్వరి, అరుణ, మహేందర్, జావేద్, ప్రమోద్‌రెడ్డి ఉన్నారు.

హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

అయిజ, జనవరి 2 : సివిల్ సప్లై హమాలీకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సివిల్ సప్లై ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద హమాలీ కార్మికులు చేపట్టిన సమ్మెను ఆయన సందర్శించారు. పౌరసరఫరాల శాఖ సంస్థలో పని చేస్తున్న హమాలీల ఎగుమతి, దిగుమతి ధరల ఒప్పందం – 2023 డిసెంబర్‌తో ముగిసిందని, నూతన ధరల పెంపుపై కార్మిక సంఘాల సమక్షంలో అధికారులు 2024 అక్టోబర్ మూడో తేదీన చర్చలు జరిపి రూ.26 నుంచి రూ.29 వరకు పెంచారని, అందుకు సంబంధించిన జీవోలను ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు. హమాలీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో హమాలీ కార్మికులు నాగరాజు, భీముడు, వీరేశ్, తిమ్మప్ప, తిరుమలేశ్, మునీంద్ర, మౌలాలి పాల్గొన్నారు.

సమ్మెలో మాట్లాడుతున్న వెంకటస్వామి

గ్రామ దేవతల ఆశీర్వాదం అందరికీ ఉండాలి

- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతు

కళాకారుల ఆటపాటలను తిలకిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గట్టు, జనవరి 2 : గ్రామ దేవతల ఆశీర్వాదం అందరికీ ఉండాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతు ఆకాంక్షించారు. మండలంలోని తప్పెట్ల మొర్సులో బుధవారం రాత్రి నిర్వహించిన రవి వెన్నెల ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రాలు, పల్లెలో పండుగలు, ఉర్సులు, గ్రామ దేవతల ఉత్సవాల సందర్భంగా క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుండం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో నాయకుడు మోనేశ్, నూర్‌పాషా, వెంకటేశ్, శ్రీరాములు, తిరుమలేశ్, రామునాయుడు, భాస్కర్, తిమ్మప్ప, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతురాలికి ఘన నివాళి

మద్దకల్, జనవరి 2 : మండలంలోని బిజ్వారం గ్రామంలో కర్రెన్న తల్లి శాంతమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు నాయుడు గ్రామానికి చేరుకొని శాంతమ్మ మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీపీ సత్యా రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కలెక్టర్‌కు వినతి

అయిజరూరల్, జనవరి 2 : మండలంలోని ఎక్లాస్‌పురం మజరా గ్రామ వైభవ దేవాలయం ప్రత్యేక గ్రామ పంచాయతీగా చేయాలని సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రాముడు ఆధ్వర్యంలో గ్రామస్తులు గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే మండలంలో 16ఎంపీటీసీ స్థానాలను 22కు పెంచాలని 3వేల ఓటర్లకు పైగా ఉన్న గ్రామాలను దృష్టిలో ఉంచుకొని మరో 6ఎంపీటీసీ స్థానాలను పెంచేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్‌కు పూల బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తిప్పన్న, వెంకటేశ్, చిన్నరాములు, భద్రయ్య, రాజు, గ్రామస్తులు జయ్యన్న, పరశేశ్‌గౌడ్, రాముడు, వెంకట్రాములు పాల్గొన్నారు.

ప్రజలు పోలీసుల సాయం పొందాలి

అలంపూర్ చౌరస్తా, జనవరి 2 : ప్రజలు అత్యవసర సమయాలలో పోలీసుల సాయం పొందాలని భావించినప్పుడు డయల్ 100కు కాల్ చేయాలని ఏఎస్సై సుబ్బారెడ్డి అన్నారు. గురువారం ఉండవెల్లి మండల కేంద్రంలో పోలీసుల సేవలు, డయల్ 100, రోడ్డు సేఫ్టీ, సైబర్ క్రైమ్స్, మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, పోక్స్ కేసులు, సీసీ కెమెరాలు ఇతర వాటిపై ప్రజలకు కళాబృందం సభ్యులు అవగాహన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. జాతీయ రహదారికి అప్రోచ్‌గా ఉన్న గ్రామాల్లో స్పీడ్ బ్రేకర్స్, లైటింగ్, సైన్ బోర్డు ఏర్పాటు చేసుకోవాల్సిన అవశ్యకతను గుర్తుచేశారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930కు సమాచారం అందించి ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళా బృందం సభ్యులు రాధమ్మ, రామాంజనేయులు, కృష్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

వృత్తివిద్యా కోర్సులు తీసుకోవాలి

అలంపూర్ చౌరస్తా, జనవరి 2 : ఇంటర్ చదువుతున్న విద్యార్థులు డిగ్రీలో వృత్తి విద్యా కోర్సులు తీసుకుంటే భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలకు చేరుతారని ప్రిన్సిపాల్ దేవానందం అన్నారు. గురువారం ఉండవల్లి మండలం పుల్లూరు గురుకుల పాఠశాలలో డిగ్రీ కళాశాలపై అడ్మిషన్స్ తీసుకునే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరూర్ మండలం మహ